## కొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి, డిసెంబర్ 13 : ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలో నిర్వహించే సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులచే కొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలిచేలా చర్యలు చేపట్టాలని విద్యా ధికారులకు కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. బుధవారం జిల్లా సమీకృత భవనంలోని ఐడీవోసీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో డీఈవో నరహరితో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లా డారు. సైన్స్ ఫెయిర్ నిర్వ హణ, విద్యాప్రమాణాలు పెంచేందుకు పలు సూచనలు చేశారు. జిల్లా కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్వహణకు కావా ల్సిన ఏర్పాట్లను పకడ్బం దీగా చేయాలన్నారు. డిసెంబర్ 20 లేదా 21 నుంచి వారం రోజుల పాటు సైన్స్ ఫెయిర్ నిర్వ హించేం దుకు అవకాశముందన్నారు. సమావేశంలో ఎంఈవోలు, ఆర్ సీవోలు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు,

## మగపిల్లలతో పాటు ఆడపిల్లలనూ చదవించాలి

మక్తల్ టౌన్ డిసెంబర్ 13 : నేటి పోటీ ప్రపంచంలో మగపిల్లలతో పాటు ఆడపిల్లలను చదివించి ఉన్నతమైన శిఖరాలకు ఎదగనివ్వాలని మహిళా శిశుసంక్షేమ శాఖ జిల్లా హబ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఉమెన్ అధికారులు రేణుక, అనిత అన్నారు. బుధవారం పట్టణంలో ప్రభుత్వ దవాఖానలో ప్రసవించిన వారికి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేసి మాట్లాడారు. ఆడపిల్లలను మగపిల్లలతో సమానంగా చూడాలని, వివక్షత చూపరాదన్నారు. ఉన్నత చదువులు చదివించాలని, సుకన్య సమృద్ధియోజన పథకంలో అకౌంట్ తీయాలన్నారు. కార్యక్రమంలో వైద్యురాలు పార్వతి, సిబ్బంది పాల్గొన్నారు

## తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీరంగాపూర్, డిసెంబర్ 13 : గ్రామీణ ప్రాంతాల్లో తపాలాశాఖలో పనిచేస్తున్న జీడీఎస్ ఉద్యో గుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జీడీఎస్ జేసీఏ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవ ధిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఉద్యో గులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. కార్య క్రమంలో రవి, రామ చం ద్రయ్య, సాగర్ ఉన్నారు.

## వైభవంగా పల్లకీ సేవ

నారాయణ పేట టౌన్, డిసెంబర్ 13 : కార్తీక మాసం ముగింపు సందర్భంగా బుధవారం పట్టణంలోని మార్కం డేయ స్వామి ఆలయంలో పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారికి రుద్రాభిషేకం, నైవేద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఊట్కూర్, డిసెంబర్ 13 : చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది లక్ష్మీప తిగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ న్యాయ సేవా ధికార ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు ప్రతిఒక్కరికీ అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ ఏర్పడిందన్నారు.

## జోరుగా క్రయవిక్రయాలు

నారాయణ పేట, డిసెంబర్ 13 : పట్టణంలోని వ్యవ సాయ మార్కెట్ యార్డులో ధాన్యం క్రయవి క్ర యాలు జోరుగా కొన సాగాయి. 99 క్వింటాళ్ల హంసరకం ధాన్యం విక్ర యానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.3,250, కనిష్ఠంగా రూ.1,853 ధర పలికింది. 2,632 క్వింటాళ్ల సోనా ధాన్యం విక్ర యానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.3,421, కనిష్ఠంగా 1,080 ధర పలికాయి. 2,370 క్వింటాళ్ల కందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.11,355, కనిష్ఠంగా రూ. 3,251 ధర పలికాయి. 567 క్వింటాళ్ల తెల్లకందులు విక్ర యానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.11,406, కనిష్ఠంగా రూ.9,000 ధర పలికినట్లు యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

## బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి

మక్తల్ టౌన్, డిసెంబర్ 13 : బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని చిల్డ్రన్ హెల్ప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సి ములు అన్నారు. చిన్నారుల హక్కుల అవగా హన సదస్సులో మహిళాభివృద్ధి శిశుసం క్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ సమీపంలోని ఇటుకల తయారీ కోసం పనిచే సేందుకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి అవగా హన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.

# చేసిన పనులకే మళ్లీ పూజలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

- రూ.15కోట్లతో వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు
- గత ఆగస్టులో కేసీఆర్ సర్కార్ హయాంలోనే ప్రారంభం
- అధికారులు తప్పదోవ పట్టించొద్దు
- మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్

వనపర్తి, డిసెంబర్ 13 : ఎమ్మె ల్యేతో చేసిన పనులకే మళ్లీ పూజలు చేయిస్తున్న అధికారులు, ప్రతి పక్ష కౌన్సిలర్ల అవివేక చేష్టలను ఎమ్మెల్యే గుర్తించాలని మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ సూచించారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్లో కౌన్సిలర్స్‌తో కలిసి చైర్మన్ గట్టు యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్ని కైన ఎమ్మె ల్యేకు పట్టణంలో జరు గుతున్న అభివృద్ధి అంశాలపై అవగా హన లేక చేసిన వాటికే మళ్లీ భూమి పూజలను చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలోనే జీవో 325 ద్వారా ఎస్‌డీపీ నిధులు రూ.15 కోట్లను అప్పటి మంత్రి నిరంజన్‌రెడ్డి తెచ్చి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, భూమి పూజలు చేశారని, వాటిలో కొన్ని పనులు కూడా పూర్త య్యాయని తెలిపారు. పట్టణంలో పార్టీలకు అతీతంగా ప్రతి వార్డుకు నిధులు కేటాయించారన్నారు. వనపర్తి అభివృద్ధి కోసం తామంత ముందుం టామని, మీరు మరిన్ని కొత్త నిధులు తీసు కోరావాలని కోరారు. పాలక వర్గ సభ్యులకు తెల్పకుండా కేవలం తన పార్టీకి సంబంధించిన కౌన్సిలర్స్ వార్డుల్లో మళ్లీ భూమి పూజలు చేయ డాన్ని తీవ్రంగా కౌన్సిలర్స్ ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వాస్తవికను తెలుసుకొని వనపర్తి అభివృద్ధికి పాటుపడాలన్నారు. స్థానిక సంస్థల ప్రొటో కాల్ తెలిసిన ఎమ్మెల్యే ఈ విధంగా వ్యవహరించడం వల్ల ఘర్షణ వాతావరణం ఏర్పడుతుందన్నారు. అధికారులు పాలకవర్గాన్నికి తెలియకుండా అధికారులు వ్యవ హరించడం కూడా సరైందికాదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు ఇకనైన జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ కంచెరవి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 13 : అధికారులు, ప్రజాప్రతిని ధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కృష్ణనాయక్ అధ్య క్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆయాశాఖ అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికను వివరించారు. వచ్చే సర్వసభ్య సమా వేశానికి అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో పాల్గొనాలన్నారు. అనంతరం కర్నె తండా లిఫ్ట్ పనులను ఆయన పరిశీలించారు.

### మహిళలకు ఉచితబస్సు ప్రయాణం ప్రారంభం

పెద్దమందడి, డిసెంబర్ 13 : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మండలంలో బుధవారం ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ఆర్టీసీ డిపో డీఎంతో కలిసి ఉచిత బస్సు ప్రయా ణాన్ని ప్రారంభించారు. కార్య క్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పీటీసీలు వేణుగోపాల్, వెంకట స్వామి, సర్పం చులుపాల్గొన్నారు.

### సీసీ రోడ్లకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

వనపర్తి, డిసెంబర్ 13 : పట్టణంలోని పలు వార్డులోని సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు తీసు కొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు,బ్రహ్మాచారి, సుమిత్ర,లక్ష్మి,జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట, డిసెంబర్ 13 : క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే పర్ణికారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని మినీ స్టేడియంలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల వాలీబాల్ స్టేట్ లెవల్ మీట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించి మాట్లాడారు. తొలిసారిగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీల్లో అదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, నల్గొండ, వరంగల్, నిజామాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన 10 జట్ల బాలికలు, 10 జట్ల బాలురు పాల్గొంటున్నాయన్నారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్‌ఘనీ, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నర్సిములు, జీసీడీవో పద్మనళిని, చెన్నవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తాం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నర్వ, డిసెంబర్ 13 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఎలాంటి అపోహలు లేకుండా మెరు గైన ఉచిత విద్యు త్తు 24 గంటల పాటు సర ఫరా చేస్తామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జయరా ములు శెట్టి అధ్య క్షతన నిర్వ హించిన మండల సర్వసభ్య సమా వేశానికి హాజరై మాట్లా డారు. ఎలాంటి అపోహలను రైతులు నమ్మొద్దన్నారు. అంతకుముందు శాఖల పని తీరుపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీణావతి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివా స్‌రెడ్డి, ఎంపీడీవో సుదర్శన్, తాసీల్దార్ మల్లా రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకర వాతావరణంలో బోధన అందించాలి : కలెక్టర్

నారాయణ పేట టౌన్, డిసెంబర్ 13 : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రీస్కూల్, పౌష్టికాహారం సరఫరా తదితర అంశాలపై సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అందే పాలు, గుడ్లు, విద్యార్థుల హాజరుశాతం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.సమా వేశంలో డీడబ్ల్యూవో వేణుగోపాల్, సీడీపీవోలు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ హామీని నిలబెట్టుకోవాలి

ఆత్మకూరు, డిసెంబర్ 13 : ఎన్నికల హామీల్లో ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామన్న మాటను నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సభలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇచ్చిన హామీని గుర్తుచేశారు. రెవెన్యూ డివిజన్‌గా గుర్తిస్తూ వెంటనే జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పేకాట స్థావరంపై దాడులు..

మక్తల్ టౌన్, డిసెంబర్ 13 : జూదానికి అలవాటు పడి గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై ట్రాన్స్‌పోర్ట్ పోలీసులు దాడులు నిర్వ హించిన ఘటన బుధవారం చోటుచేసు కున్నది. ఎస్సై పర్వతాలు అందించిన సమాచారం ప్రకారం.. మక్తల్ పట్టణ శివారులో కొంతమంది పేకాట ఆడుతుం డగా పోలీసులు బుధవారం సాయంత్రం పేకాట స్థావరంపై దాడులు చేసి ఏడుగురు వ్యక్తులు వారి వద్ద ఉన్న రూ.15,350 నగదు ఐదు సెల్‌ఫోన్లు, ఆరు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏడుగురిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

## విధులనుంచి ఉద్యోగిని తొలగింపు

వనపర్తి టౌన్, డిసెంబర్ 13 : తప్పుడు ధృవపత్రాలు సమర్పించిన ఉద్యోగి చైల్డ్‌హెల్ప్‌లైన్ కో–ఆర్డినేటర్ పోస్ట్ నుంచి తొల గించినట్లు జిల్లా శిశు సంక్షేమశాఖాధికారి రామ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. గతంలో కలెక్టర్ ఆదేశాల మేరకు కో–ఆర్డినేటర్ పోస్ట్‌కు దరఖాస్తులు స్వీకరించి శైలజను ఎంపిక చేశామన్నారు. ఆమెపై ఫిర్యాదు రావడంతో విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టగా లలిత పబ్లిక్ పాఠశాలలో చదివినట్లు తప్పుడు బోనఫైడ్ సమర్పించిందని విచారణలో వెల్ల డైందని కలెక్టర్ ఆదేశాల మేరకు చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినేటర్ పోస్ట్ నుంచి ఆమెను విధుల నుంచి తొలగించి పోలీసులకు సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 78421152 65 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

## పెన్షనర్ల జీతాలు చెల్లించాలి

మక్తల్ టౌన్, డిసెంబర్ 13 : విశ్రాంతి ఉద్యోగులకు వెంటనే పెన్షన్ చెల్లించాలని పింఛన్ దారులు సంఘం సభ్యులు కోరారు. బుధవారం పట్టణంలోని విలేకరులతో పెన్షన్‌దారుల సంఘం అధ్యక్షుడు గోపాలం, కోశాధికారి సిద్ధి లింగయ్యలు మాట్లా డారు. పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్న వారికి డిసెంబర్ నెల 13వ తేదీ గడిచినప్పటికీ డబ్బులను ఖాతాల్లో జమ చేయ లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ మాదిరిగానే పెన్షన్ దారులకు డబ్బులను నెలనెలా 1వ తేదీన ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. సంఘం సభ్యులు సూర్యప్రకాశ్, కృష్ణయ్యగౌడ్ ఉన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, డిసెంబర్ 13 : క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని క్రిస్మస్ విందుతో పాటు సన్మానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని పద్మావతి తెలిపారు. వ్యక్తిగత విభాగంలో సామా జిక సేవ, ఆరోగ్యం, విద్య, సాహిత్యం, లలిత కళలు, ఆటలు వంటి వాటిలో ఐదేండ్లు సేవ చేసిన వారు, ఆరోగ్యం, విద్య, సామాజిక సేవల్లో 30 ఏండ్లు సేవ చేసిన అను భవం కలిగిన క్రిస్టియన్ వ్యక్తులు అర్హులన్నారు. అందుకు తగిన పత్రాలను జోడించి ఈ నెల 15లోపు కలెక్ట రేట్‌లోని 207 నంబర్‌లో మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో వ్యక్తిగతంగా సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు 04023 391067, tscmfc@gmail.com, www.tscmfc.in లో సంప్రదించాలని సూచించారు.